1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 46 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 16 ఫిబ్రవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 46 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Monday 16 February 2026 PAGES : 8 PRICE : 3/-




# రైతులకు పూర్తి రక్షణ... రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు: అమిత్ షా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 15)

అమెరికా, యూరోపియన్ యూనియన్‌లతో భారత్ ఇటీవల కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందంటూ కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా ఖండించారు. రైతుల విషయంలో కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తూ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఒప్పందంలోనూ వ్యవసాయం, పాడి, మత్స్య రంగాల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గాంధీనగర్‌లో దేశంలోనే తొలి సెంట్రల్ బ్యాంక్ -మిగతా 5లో

# సామాన్యుల కోసమే 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 15)

గడిచిన దశాబ్ద కాలంగా రక్షణ రంగంలో తీసుకువస్తున్న సంస్కరణల ప్రయోజనాలు ఆపరేషన్ సిందూర్ (రాజూవతీష్‌అశీఅ ాఅఅసశీశీ) సమయంలో స్పష్టంగా కనిపించాయని ప్రధాని మోదీ (ూవీ వీశీఅ) పేర్కొన్నారు. భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత్ ఎప్పుడూ సంసిద్ధతతో ఉండాలన్న ఆయన.. రక్షణ రంగాన్ని ఆధునికీకరించడంతోపాటు స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పీటీఐ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చిన మోదీ.. అనేక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. -మిగతా 5లో

# నేడు ఏపీలో బిల్ గేట్స్ పర్యటన



- సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌తో కీలక అంశాలపై గేట్స్ చర్చలు
- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సహకారంపై ప్రధానంగా దృష్టి
- ఆర్‌టీజీఎస్ కేంద్రం, ఉండవల్లి పొలాలను సందర్శించనున్న బిల్ గేట్స్
- గేట్స్ ఫౌండేషన్ సహకారంతో సంజీవని ప్రాజెక్టును విస్తరించనున్న ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 15)

మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపక అధినేత బిల్ గేట్స్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చించేందుకు ఆయన తన బృందంతో కలిసి ఏపీకి వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌లతో సమావేశమవుతారు. ఆదివారం అందిన సమాచారం ప్రకారం, సోమవారం ఉదయం 10 గంటలకు బిల్ గేట్స్ సచివాలయానికి చేరుకుంటారు. ముందుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించి, పాలనలో సాంకేతికత వినియోగాన్ని పరిశీలిస్తారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రులు, అధికారులతో బిల్ గేట్స్ బృందం సమావేశమవుతుంది. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఇప్పటికే అమలవుతున్న ప్రాజెక్టులను మరింతగా విస్తరించడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చిస్తారు. 'స్వర్ణాంధ్ర విజన్-2047' లక్ష్యాల సాధనకు చేపట్టిన సంస్కరణలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య, మెడ్‌టెక్, సంజీవని వంటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ముఖ్యంగా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో నడుస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు పనితీరును ప్రభుత్వం ఆయనకు ప్రత్యేకంగా వివరించనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.సమావేశాల అనంతరం, బిల్ గేట్స్ బృందం అమరావతిలోని ఉండవల్లి సమీపంలో ఉన్న ఓ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తుంది. అక్కడ డ్రోన్లు, ఏఐ టెక్నాలజీ సహాయంతో చేపడుతున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిశీలించనుంది.

# జనసేనకు భారీ విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

**శివరాత్రి పర్వదినాన జనసేనకు శుభారంభం**

**పార్టీకి రూ.2 కోట్ల విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్**

**పార్టీ కోసం శ్రమించే వారే తమకు ముఖ్యమని ప్రకటన**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 15)

శివరాత్రి పండుగ రోజు జనసేన పార్టీకి మరో శుభారంభం అయింది. పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్వయంగా తొలి సభ్యత్వం తీసుకుని పార్టీకి రూ.2 కోట్ల విరాళం ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే వారిని "ఉద్యమి"గా గౌరవిస్తామని తెలిపారు.పార్టీ పోరాటానికి బలం చేకూర్చి, నవతరంలో ప్రేరణ కలిగించే వారిని "సాధక్"గా, పరోక్షంగా సమయం, ఆర్థికం, సాంకేతికం, సేవా, మేధో సహకారాలు -మిగతా 5లో

# సీమలో సిరుల పంట

**రూ.30 వేల కోట్లతో అంతర్జాతీయ ఉద్యానహబ్**

**వచ్చే మూడేళ్లలో మరో 15 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 15)



ఉమ్మడి ప్రకాశం జిల్లా సహా రాయలసీమ ముఖచిత్రమే మార్చేలా.. కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దేలా రూ.30 వేల కోట్లతో ప్రతిపాదనలు సమర్పిస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. రాష్ట్ర ఉద్యాన విస్తీర్ణంలో 43%, ఉత్పత్తిలో 55% వాటా ఈ ప్రాంతానిదే. అధిక విలువ కలిగిన 65 రకాల పంట ఉత్పత్తులు అక్కడి నుంచే వస్తున్నాయి. రూ.81,734 కోట్ల స్థూల విలువ జోడింపు (జీవీఏ) అందిస్తోంది. -మిగతా 5లో

# సవాళ్లున్నా సంక్షేమం.. అభివృద్ధే సంకల్పం

**పేదలకు వివిధ రూపాల్లో లబ్ధి రూ.51,883 కోట్లు**




(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 15)

అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో బడ్జెట్ ప్రతులను చంద్రబాబుకు అందిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. చిత్రంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఒకటీ ఒకటీ కలిస్తే ప్రతిసారీ రెండే కానక్కర్లేదు.. ఒక్కోసారి అనూహ్యంగా ఎన్నో రెట్ల బలం సమకూరొచ్చు... 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి రాష్ట్రంలో అఖండ విజయం -మిగతా 5లో

# 'వికసిత్ భారత్' నిర్మాణానికి ఏపీ బడ్జెట్ పునాది: పీవీఎన్ మాధవ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 15)

ఏపీ బడ్జెట్ ప్రగతిశీల బడ్జెట్ అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో ఆయన ఆడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. భవిష్యత్ కార్యాచరణపై అధికార ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లను సమ్మిళితం చేస్తూ ప్రజలకు వివరించాలని సూచించారు.


"శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్.. రాష్ట్రాభివృద్ధికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్. సంపద సృష్టి, అభివృద్ధి, సంక్షేమం ఆధారంగా బడ్జెట్ రూపొందించారు. రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించడం సాహసోపేతమైన చర్య. రెవెన్యూ లోటును 1.86 శాతానికి పరిమితం చేయడం ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనం. 'వికసిత్ ఏపీ' ద్వారా 'వికసిత్ భారత్' నిర్మాణానికి ఈ బడ్జెట్ పునాది వేస్తోంది" అని మాధవ్ అన్నారు.

# ఏఐ నాయకత్వానికి అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయి: శామ్ ఆల్ట్‌మన్

**ఏఐలో భారత్ పూర్తిస్థాయి లీడర్‌గా ఎదుగుతుందన్న శామ్ ఆల్ట్‌మన్**

**చాట్‌జీపీటీకి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ భారత్**

**భారత్‌లో వారానికి 10 కోట్ల యాక్టివ్ యూజర్లు ఉంటున్నారని వెల్లడి**



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 15)

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ఒక పూర్తిస్థాయి లీడర్‌గా ఎదిగే సత్తా ఉందని చాట్‌జీపీటీ సృష్టికర్త 'ఓపెన్‌ఏఐ' సీఈవో శామ్ ఆల్ట్‌మన్ ప్రశంసించారు. అందుకు అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయని అన్నారు. భారత్‌లో చాట్‌జీపీటీని వారానికి 10 కోట్ల మంది యాక్టివ్ యూజర్లు ఉపయోగిస్తున్నారని, ఇది తమకు ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అని ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 16 నుంచి న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభం కానున్న 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక మీడియా కథనంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా తర్వాత భారత్‌లోనే తమకు అత్యధిక యూజర్లు ఉన్నారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక విద్యార్థి యూజర్లు కూడా భారత్ నుంచే ఉన్నారని, శాస్త్రీయ పరిశోధనల కోసం ఉద్దేశించిన 'ప్రిజమ్' అనే ఉచిత టూల్ వినియోగంలో భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని వివరించారు. వచ్చే వారం తాను భారత్‌లో పర్యటించనున్నట్లు ఆల్ట్‌మన్ తెలిపారు. -మిగతా 5లో

# చమురు కొనుగోళ్లు.. రాజకీయ ఒత్తిళ్లు పనిచేయవు: జైశంకర్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 15)

వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేసిందంటూ అమెరికా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చమురు దిగుమతులపై భారత విదేశాంగ మంత్రి జై శంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంధన కొనుగోళ్ల విషయంలో రాజకీయ ఒత్తిళ్లు పనిచేయవన్నారు. అది జాతీయ ప్రయోజనాలపై ఆధారపడి ఉంటుందని.. భారత్ ఈ విషయంలో స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్నారు. జర్మనీలోని మ్యూనిచ్ భద్రతా సమావేశంలో జై శంకర్ (రా జీఖఅంష్ఖఅఖ్షీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ ప్రశ్నకు బదులిస్తూ.. భారత్ తన వ్యూహాత్మక ప్రయోజనాలకు కట్టుబడి ఉంటుందన్నారు. 'ఇంధన సమస్యల విషయానికొస్తే.. ప్రస్తుతం మార్కెట్ సంక్లిష్టంగా ఉంది. భారత్‌లోని చమురు కంపెనీలు యూరప్‌తో సహా ప్రపంచంలోని -మిగతా 5లో

# గ్రహాంతర జీవులు ఉన్నాయి.. కానీ: ఒబామా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 15)

అంతుచిక్కని రహస్యంగా మారిన గ్రహాంతరవాసులపై ఎన్నో ఊహాగానాలు వస్తుంటాయి. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువుల వంటి వాటితో అమెరికాలోని 'ఏరియా 51'కు బలమైన సంబంధాలున్నాయన్న ప్రచారమూ ఉంది. దీనిపై అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఓ పాడ్‌కాస్ట్‌లో (ాఝఝ ాఎశీబ్ ాశ్రీఅవఅం జుఇఅర్‌వఅఎవ) ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏదో ఒక గ్రహంపై గ్రహాంతర వాసులు ఉండే విషయాన్ని తాను బలంగా నమ్ముతున్నానని అన్నారు. కానీ.. ఏలియన్స్‌ను ఏరియా 51 లో అమెరికా నిర్బంధించిందనే ఊహాగానాల్లో నిజం లేదని స్పష్టం చేశారు. దీనిని నిరూపించడానికి ఎటువంటి ఆధారాలు కూడా లేవన్నారు. దశాబ్దం క్రితం యూఎస్ ఎయిర్ ఫోర్స్ రీపర్ డ్రోన్లు సేకరించిన రాడార్ రికార్డింగ్‌లలో మధ్యప్రాచ్యంలోని కొన్ని ప్రాంతాలపై అసాధారణ జీవుల ఉనికి కనిపించిందని పలు నివేదికలు సూచిస్తుండడంపై ఒబామా స్పందించారు. గ్రహాంతర వాసుల ఉనికికి సంబంధించిన పలు రికార్డులు అమెరికా ప్రభుత్వం దగ్గర ఉన్నట్లు తాను అధికారంలో ఉన్న సమయంలో కూడా సమాచారం లేదన్నారు. -మిగతా 5లో



# ఇక జనరల్ బోగీల్లోనూ నిరంతరం శుభ్రత తొలి దశలో 80 రైళ్లలో ప్రారంభం

**మూడేళ్లలో అన్నింటికీ విస్తరణ**




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 15)

రైల్వే శాఖలో కొత్త సంస్కరణల్లో భాగంగా ఇకమీదట రిజర్వ్ బోగీలతోపాటు జనరల్ బోగీల్లోనూ ప్రతి గంటకోసారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఆయన శనివారం సాయంత్రం ఇక్కడి రైల్‌భవన్‌లోని తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. తొలివిడతలో భాగంగా... దేశవ్యాప్తంగా 80 రైళ్లల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. వీటిలో దక్షిణ మధ్య రైల్వే నుంచి 5 రైళ్లను ఎంపిక చేశారు. ఆరునెలల తర్వాత ఈ సౌకర్యాన్ని మరో 80 రైళ్లకు విస్తరిస్తామని, క్రమేణా మూడేళ్లలో అన్ని రైళ్లలోని జనరల్ బోగీలనూ శుభ్రపరిచే దిశగా వెళ్తామని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. రైలు బయలుదేరిన చోటునుంచి గమ్యస్థానం చేరేవరకు రద్దీగా ఉండే సమయాల్లో ప్రతి గంటకోసారి, మిగతా సమయాల్లో గంటన్నరకోసారి శుభ్రత కార్యక్రమాలు కొనసాగించబోతున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ప్రయాణికులపై అదనపు ఛార్జీల భారమేమీ వేయబోమని స్పష్టంచేశారు. శుభ్రత కార్యక్రమాలను నిర్వహించేందుకు -మిగతా 5లో



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

16.02.26 సోమవారం


# తిట్టినోడికేమో సెంట్రల్ జైల్....

## కొట్టి, దాడి చేసినవాడికేమో స్టేషన్ బెయిల్

## ఇదీ కూటమి ప్రభుత్వ తీరు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)

తిట్టినోడినేమో సెంట్రల్ జైల్‌కు పంపుతూ వేధిస్తూ, తమను కొట్టి, తమ ఇళ్ల పై దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి కూటమి ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తుందని వైసిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రక్కన పెట్టి ఉదయం, సాయంత్రం జైలుకు పంపాలని ఆలోచిస్తుందన్నారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తొలుత ఆయన పొదిలి శ్రీ పార్వతీ సమేత శ్రీ నిర్మమహేశ్వరస్వామి వారికి సారె తీసుకువచ్చి అందజేశారు. దర్శన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతు ప్రభుత్వం పై పలు విమర్శలు చేశారు. ప్రభుత్వ తీరు బాగాలేదని తిట్టినొడికి సెంట్రజైల్, కొట్టినోడికి స్టేషన్ బెయిల్ ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజాపాలన ఆలోచనమాని కక్ష సాధింపుగా వ్యవహరిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు మహ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి, వైసిపి పట్టణ కన్వీనర్ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు కెవి రమణారెడి, యక్కలి శేషగిరిరావు, గొలమారి చెన్నారెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# లింగోద్భవ అభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)

పొదిలి పట్టణంలోని శ్రీ పార్వతీ సమేత శ్రీ నిర్మా మహేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకుని శివరాత్రి ముగింపు సందర్భంగా రాత్రి 11.45 గంటలకు శివాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించిన లింగోద్భవ అభిషేకంలో ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఆలయ దేవదాయశాఖ జిల్లా అధికారి ఏసి పానకాలరావు, ఈఓ నర్రా నారాయణరెడ్డి, ఆలయ ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్యలు ఆయనకు ఆలయ అర్చకులతో కలిసి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన లింగోద్భవ అభిషేకంలో పాల్గొని ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అరుణాచలం నుంచి తెప్పించిన భస్మంతో అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ సన్నిధిలోని నందీశ్వరుని వద్ద నంది సేవను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డిలు ఎమ్మెల్యేకు పట్టు వస్త్రాలు అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించిన తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, మార్కాపురం ఏఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పొదిలి మండల పార్టీ అధ్యక్షులు





# నేడు పిజిఆర్ఎస్ రద్దు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 15)

మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రభుత్వం సోమవారం ను ఐచ్ఛిక సెలవుగా ప్రకటించిందని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు తెలిపారు. దీంతో పిజిఆర్ఎస్ ను రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం శివరాత్రి పండుగ, ప్రకాశం జిల్లా పాకలలో నిర్వహించిన బీచ్ ఫెస్టివల్‌కు సిబ్బంది విధులకు హాజరు కావడంతో ఈ రెండు కారణాలతో పిజిఆర్ఎస్‌ను సోమవారం రద్దు చేసినట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. కావున మార్కాపురం జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి ప్రజలెవరూ పిజిఆర్ఎస్ అర్జీలు ఇచ్చేందుకు జిల్లా కేంద్రానికి రాకుండా తమకు సహకరించాలని ఆయన కోరారు.

# జిల్లా ప్రజలు సంతోషంగా ఉండాలి

## ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి

## మాగుంటకు ఘన స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆ దేవదేవుడిని కోరుకున్నట్లు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దక్షిణ కాశీగా పేరొందిన పొదిలి శ్రీ పార్వతీ సమేత నిర్మామహేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వాహణాధికారి నర్రా నారాయణరెడ్డి, దేవస్థాన కమిటీ ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్యల ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో ఎంపి మాగుంటకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా, మరియు పొదిలి ప్రాంత ప్రజలకు మాగుంట కుటుంబం తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి శివాలయం గాలిగోపురం నిర్మాణ దాత, విశ్రాంత ఇంజనీర్ మాకినేని వెంకట రమణయ్య, పొదిలి ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాంస, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్, రథ నిర్మాణ దాత సామంతపూడి నాగేశ్వరరావు, గునుపూడి భాస్కర్, దోర్నాల అంజిరెడ్డి, వరికుంట్ల అనిల్, కాటూరి వెంకటనారాయణబాబు, డాక్టర్ స్వర్ణ గీత, కాటూరి నారాయణ ప్రతాప్, ఎస్ఎం భాష, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, సోమిశెట్టి శ్రీదేవి, కల్లూరి సోమయ్య, పోపూరి నరేష్, మీగడ ఈశ్వర్‌రెడ్డి, ముని శ్రీనివాసులు, (తరువాయి 4లో...)



# త్రిపురాంతకం ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఫిబ్రవరి 15)

త్రిపురాంతకంలోని శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి దేవస్థానము, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానాల వద్ద భద్రతా ఏర్పాట్లను మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు స్వయంగా పరిశీలించారు. మహా శివరాత్రి వేడుకల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర భద్రతా చర్యలు చేపట్టారు జిల్లా పోలీసులు. దేవాలయాల వద్ద ప్రత్యేక నిఘా, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేస్తున్న పోలీసులు. భక్తులు పోలీసు సిబ్బందితో సహకరిస్తూ,ఉత్సవాలను ప్రశాంత, సురక్షిత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. త్రిపురాంతకంలోని శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి దేవస్థానం, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి మహోత్సవాలు, 17న నిర్వహించనున్న రథోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదివారం అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గాలు, క్యూలైన్లలో ఏర్పాటు చేసిన భద్రతా, బందోబస్తు చర్యలను పరిశీలించారు. అదేవిధంగా దేవాలయం, రథం వద్ద ఉన్న భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. దేవాలయం వద్ద భక్తులతో ఎస్పీ మాట్లాడి ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఆలయ పరిసరాలను సందర్శించి, దర్శనానికి వచ్చే భక్తులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం క్యూలైన్లను క్రమబద్ధంగా నిర్వహించాలని, ఆలయం లోపల భక్తుల ప్రవేశం, బయటకు వెళ్లే మార్గాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దర్శనార్థం వచ్చే భక్తుల వాహనాలు నిలిపే పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలను క్రమపద్ధతిలో పార్క్ చేయేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా సమర్థవంతంగా క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ప్రయాణికులు మరియు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన బందోబస్తు నిర్వహించి, ప్రశాంత వాతావరణంలో శివరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. త్రిపురాంతకంలో మహాశివరాత్రి ఉత్సవాలు, (తరువాయి 4లో...)






# పాకల.. జనసంద్రం !!

## బీచ్ ఫెస్టివల్‌కు పోటెత్తిన ప్రజలు

## 2 లక్షలకు పైగా వచ్చినట్లు అంచనా

## హెలీ టూరిజం, సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తిన సాగర తీరం



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 15)

పాకల సముద్ర తీరం జనసంద్రంగా మారింది. రాష్ట్ర మ్యారీ టైం బోర్డు, పర్యాటక శాఖ సంయుక్తంగా ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించిన బీచ్ ఫెస్టివల్ చరిత్రలో నిలిచిపోనుంది. హెలీ టూరిజం, రేస్ బోట్ రైడింగ్, వివిధ ప్రాంతాల రుచులను తెలియజేసేలా ఫుడ్ స్టాల్స్, బీచ్ స్పోర్ట్స్, వివిధ వస్తువుల ప్రదర్శన శాలలు, వినోద కార్యమాలతో పాటు సముద్ర హోరును తలదన్నేలా నిర్వహించిన సంగీత ఝరితో సాగర తీరం కిటకిటలాడింది. రెండు లక్షలకు పైగా ప్రజలు వచ్చినట్లు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ ప్రకటించారు.

**ఆదివారం కూడా హెలీ టూరిజం**

హెలికాప్టర్ రైడింగ్ కు ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపడంతో సోమవారం కూడా హెలీ రైడింగ్ ఉంటుందని నూకసాని బాలాజీ తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాకల బీచ్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చి దిద్దుతామని ప్రకటించారు.

## జనసేనకు భారీ విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

అందించే వారిని "ప్రదాత"గా ఇకపై పిలుస్తామని పవన్ కల్యాణ్ ప్రకటించారు.జనసేన పార్టీ ప్రారంభంలో 150 మందితో మొదలైందని, 2021లో మొదటి విడత సభ్యత్వంలో 90 వేలు నమోదు అయ్యాయని పవన్ తెలిపారు. గత ఎన్నికల ముందు ఆ సంఖ్య 6 లక్షలకు చేరిందని... ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. చిన్న వ్యాపారులు, కూలీలు, చదువుకున్నవారు అందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యారని, పార్టీ ఆశయాలకు అనుగుణంగా నడిచేవారే ముఖ్యమని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, పార్టీ అధ్యక్షుల రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గత సభ్యత్వ నమోదులో అత్యధిక సభ్యత్వాలు చేసినవారి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

## ఇక జనరల్ బోగీల్లోనూ నిరంతరం శుభ్రత తొలి దశలో 80 రైళ్లలో ప్రారంభం

ప్రతి రైలులో ఒక ప్రొఫెషనల్ బృందాన్ని, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. ఈ కంట్రోల్‌రూం ద్వారా రైళ్ల పరిశుభ్రతకు సంబంధించిన ఫొటోలను ఎప్పటికప్పుడు ఏఐ ఆధారంగా పరిశీలించి సేవల నాణ్యతను మదింపుచేయనున్నట్లు చెప్పారు. రైళ్లలో దిండ్లు, దుప్పట్ల సరఫరాతోపాటు, చిన్న చిన్న రిపేర్ పనులన్నింటినీ ఒకే కాంట్రాక్టర్‌కు అప్పగిస్తామని వెల్లడించారు. రైళ్ల పరిశుభ్రత కోసం నియమించే సిబ్బందికి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీచేయనున్నారు. ఈ పనులను పర్యవేక్షించే సూపర్వైజర్ కనీసం 12వ తరగతి లేదంటే ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు.

## రైతులకు పూర్తి రక్షణ... రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు: అమిత్ షా

డిజిటల్ కరెన్సీ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటులో నిలబడి రాహుల్ గాంధీ రైతుల ప్రయోజనాలను కాపాడతామని మాట్లాడటం నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడంలో కాంగ్రెస్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, ఇప్పుడు వాణిజ్య ఒప్పందాల గురించి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన ప్రతి చర్చలోనూ రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి హాని కలగకుండా సంపూర్ణ భద్రత కల్పించారని హామీ ఇచ్చారు.

గత యూపీఏ ప్రభుత్వంతో పోలుస్తూ తమ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేసిన మేలును అమిత్ షా వివరించారు. మన్మోహన్ సింగ్ హయాంలో కేవలం రూ. 26,000 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, ప్రధాని మోదీ నాయకత్వంలో రూ. 1,29,000 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. గత దశాబ్ద కాలంలో కనీస మద్దతు ధరకు ఆహార ధాన్యాల సేకరణ పదిహేను రెట్లు పెరిగిందని తెలిపారు. "70 ఏళ్లుగా కాంగ్రెస్ రుణమాఫీ గురించి మాట్లాడిందే తప్ప చేసిందేమీ లేదు. కానీ మా ప్రభుత్వం, రైతులు అప్పులపాలు కాకుండా ఉండేందుకు ఏటా రూ. 6,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది" అని ఆయన అన్నారు.స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ పాడి రంగం దెబ్బతింటుందన్న విమర్శలను కూడా ఆయన తిప్పికొట్టారు. ప్రభుత్వం పాడి ఉత్పత్తి రంగాన్ని బలహీనపరచలేదని, మరింత బలోపేతం చేసిందని స్పష్టం చేశారు. అన్ని ఒప్పందాలలోనూ పాడి రంగానికి పూర్తి రక్షణ కల్పించామని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు కూడా ఈ చర్చకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత నెలలో భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముగియడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరడం వంటి పరిణామాల నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**మొదటి పేజీ తరువాయి**

## సీమలో సిరుల పంట

అయినా కోత అనంతర నష్టాలు, మార్కెట్ సమస్యలు, మౌలిక వసతుల లోటు రైతుల ఆదాయాన్ని, ఎగుమతి సామర్థ్యాల్ని దెబ్బతీస్తోంది. ఈ సమస్యలకు పరిష్కారం చూపడంతోపాటు ఉద్యాన సాగు మరింత విస్తరించడం ద్వారా అక్కడి రైతుల జీవితాల్లో సమూల మార్పులు తేవాలని లక్ష్యం. దీనిలో భాగంగా ప్రస్తుతం 21 లక్షల ఎకరాల్లో సాగవుతున్న ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని వచ్చే మూడేళ్లలో 36 లక్షల ఎకరాలకు, ఉత్పత్తిని 222 లక్షల టన్నుల నుంచి 445 లక్షల టన్నులకు పెంచేలా.. సమీకృత అభివృద్ధి ప్రణాళికలు రూపొందించింది. రైతులకు సాగునీటి సమస్యలు, రవాణాకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం మౌలిక సౌకర్యాలు కల్పించనుంది. పూర్వోదయ పథకం కింద కేంద్ర సహకారంతో ఈ ప్రాజెక్టు అమలు చేయనుంది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు దీనిపై కేంద్ర మంత్రులతో చర్చించారు. వారి నుంచి సానుకూల స్పందన లభించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే రూ.30 వేల కోట్లతో అంతర్జాతీయ ఉద్యానహబ్ ఏర్పాటును బడ్జెట్‌లో ప్రతిపాదించినట్లు తెలిసింది.

## సవాళ్లున్నా సంక్షేమం.. అభివృద్ధే సంకల్పం

సాధించడంతోపాటు అటు కేంద్రంలోనూ కీలక భాగస్వామిగా మారడం అలాంటిదే. ఆ పరపతితో.. మన సత్తువకు కేంద్ర బలాన్ని జోడించి, పీకల్లోతు అప్పుల్లో ఉన్న ఆర్థిక నావను గట్టెక్కించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శతథా ప్రయత్నిస్తోంది. సంక్షేమంతోపాటు అభివృద్ధిలోనూ సొంత వనరులతోపాటు కేంద్ర పథకాలు చేదోడుగా ముందుకెళుతోంది. ఈ క్రమంలో కేంద్ర బడ్జెట్ కన్నా ముందే ప్రణాళికలు రూపొందించుకుంది. మన ఆకాంక్షలు, అవసరాలపై ఢిల్లీ పెద్దలతో నిరంతరం సంప్రదిస్తోంది. తాజా కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావించిన పథకాలను రాష్ట్రానికి ఎలా తెచ్చుకోవాలో, ఛాలెంజ్ మోడ్‌లో ఎక్కువ నిధులు ఎలా సాధించుకోవాలో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

వీటన్నింటినీ శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం పదేపదే నొక్కిచెప్పింది. 'కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా ఉంది' అని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సూటిగా చెప్పేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో శనివారం ప్రవేశపెట్టారు. రూ.3,32,205.34 కోట్ల అంచనా వ్యయంతో పద్దును సమర్పించారు. రెవెన్యూ లోటును రూ.22,002 కోట్లకే పరిమితం చేస్తామని పేర్కొన్నారు. ద్రవ్యలోటు రూ.75,868.09 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు. ఆర్థిక మంత్రిగా కేశవ్‌కు ఇది వరుసగా మూడో బడ్జెట్. పేదలకు నేరుగా రూ.వేల కోట్ల నిధులిస్తున్న సంక్షేమ పథకాలకు ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్లో పెద్ద పీట వేశారు. సామాజిక పింఛన్లకు పెద్ద మొత్తంలో నిధులిచ్చారు. మహిళలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి గణనీయమైన కేటాయింపులు చూపారు. సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాలకు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కేంద్ర సహకారం తీసుకుంటామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి ఎలా ఉపయుక్తమయ్యే ఆస్కారం ఉందో కూడా ఈ బడ్జెట్‌లో విశదీకరించారు. ఐదేళ్ల వైకాపా అస్తవ్యస్త విధానాల నుంచి రాష్ట్రాన్ని ఎలా గట్టెక్కిస్తున్నామో వెల్లడించారు.

## ఏఐ నాయకత్వానికి అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయి: శామ్ ఆల్ట్‌మన్

ఏఐని "భారత్‌లోనే, భారత్‌తోనే, భారత్ కోసమే" అభివృద్ధి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. గతేడాది ఢిల్లీలో తొలి కార్యాలయాన్ని ప్రారంభించామని, ఈ ఏడాది కార్యకలాపాలను మరింత విస్తరించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఏఐ ప్రయోజనాలను అందరికీ అందించేందుకు ప్రభుత్వంతో కొత్త భాగస్వామ్యాలు కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయని ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు.

అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా ఏఐని క్షేత్రస్థాయికి చేర్చడానికి 'యాక్సెస్, అడాప్షన్, ఏజెన్సీ' అనే త్రిముఖ వ్యూహాన్ని అనుసరిస్తున్నామని తెలిపారు. ఇటీవలే నాలుగు భారతీయ నగరాల్లో 200 మందికి పైగా ఎన్జీవో ప్రతినిధులకు చాట్‌జీపీటీ వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## చమురు కొనుగోళ్లు.. రాజకీయ ఒత్తిళ్లు పనిచేయవు: జైశంకర్

ఇతర ప్రాంతాలను కూడా పరిశీలిస్తాయి. ఖర్చులు, నష్టాలు, లభ్యతను చూసి.. వారి ప్రయోజనాలకు తగ్గట్లు నిర్ణయాలు తీసుకుంటారు' అని అన్నారు. అమెరికాతో ఇటీవల ఇండియాకు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో భారత దిగుమతులపై సుంకాలను అగ్రరాజ్యం 18 శాతానికి తగ్గించింది. ఈ క్రమంలో రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేసేందుకు ఆ దేశం కట్టుబడి ఉందంటూ అమెరికా ప్రకటించింది. ఈ విషయంలో భారత్ మాత్రం స్పందించలేదు. తాజాగా జై శంకర్ వ్యాఖ్యలతో యూఎస్‌కు సమాధానమిచ్చినట్లైంది.

## గ్రహాంతర జీవులు ఉన్నాయి.. కానీ: ఒబామా

**ఏమిటీ ఏరియా 51?**

అమెరికాలోని నెవాడలో ఉన్న 'ఏరియా 51' అత్యంత రహస్య ప్రాంతం. ఇక్కడ అమెరికా సైన్యం, శాస్త్రవేత్తలు ఆయుధాలు సహా పలు రకాల టెక్నాలజీలను పరీక్షిస్తారు. సైనిక శిక్షణ కూడా ఇస్తారు. ఈ స్థావరాన్ని 1955లో ఏర్పాటు చేశారు. నెవాడ ఎడారిలో 200 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఇది ఉంది. ఇక్కడ గతంలో లాక్‌హీడ్ మార్టిన్ యూ-2 నిఘా విమానాలను పరీక్షించారు. ఆ తర్వాత నుంచి పలు రహస్య ఫైటర్ జెట్ల పనితీరును ఇక్కడ అంచనా వేశారు. ఒకప్పుడు ఇక్కడ ఉపగ్రహ చిత్రాలు తీయడంపై నిషేధం ఉండేది. కానీ, ఇప్పుడు దానిని తొలగించారు.

## సామాన్యుల కోసమే 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' - ప్రధాని మోదీ

**వాణిజ్య ఒప్పందాలతో ప్రయోజనం..**

యూపీఏ ప్రభుత్వ హయాంలో వాణిజ్య చర్చలపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వారి ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేని కారణంగా విదేశాలతో విశ్వసనీయతతో కూడిన చర్చలు జరపలేక పోయారన్నారు. తద్వారా ఏ చర్చలనూ పూర్తి చేయలేక పోయారని విమర్శించారు. తమ హయాంలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, యూకే, ఈయూ, అమెరికాలతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలతో ఎంఎస్ఎంఈలకు ఎంతో ప్రయోజనం చేకూరిందన్నారు. ముఖ్యంగా కార్మిక ఆధారిత రంగాలకు లబ్ధి చేకూరిందని, ఆయా దేశాలకు తక్కువ సుంకాలతోనే ఎగుమతులు చేసుకునే వీలు కలిగిందన్నారు.

రైతులకు ద్రోహం చేస్తున్నట్లే! - ట్రేడ్ డీల్‌పై ప్రధానికి రాహుల్ ప్రశ్నలు

**రక్షణ రంగానికి పెద్దపీట..**

అంతర్జాతీయంగా భారత్ అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న దృష్ట్యా ప్రస్తుత వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత తమ ప్రభుత్వానికి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అందుకే తాజా బడ్జెట్‌లో ఈ రంగానికి రూ.7.85లక్షల కోట్లు కేటాయించామన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల పథం (=వటశీతీఎ జుఞజూతీవంం) సామాన్య పౌరులకు భారీ స్థాయిలో ప్రయోజనం చేకూరుస్తోందని చెప్పారు. రాబోయే దశాబ్దం పాటు నిర్మాణాత్మక సంస్కరణలు, లోతైన ఆవిష్కరణలు, పాలనను మరింత సరళీకరించడం.. ఈ మూడు ముఖ్యమైన సంస్కరణలనే ప్రధానంగా కొనసాగిస్తామన్నారు.


**మహిళలే కీలకం..**

'వికసిత్ భారత్' సృష్టించడంలో మహిళలు అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తారని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారిని శక్తిమంతం చేస్తాయని ప్రధాని మోదీ అన్నారు. అంతరిక్షం, స్టార్టప్ వంటి అనేక రంగాల్లో వీరు గొప్ప ప్రభావాన్ని చూపిస్తున్నారని గుర్తు చేశారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్వల్పకాలిక ప్రజాదరణ పథకాల జోలికి వెళ్లలేదని.. ఉద్యోగాల కల్పన, సుస్థిరాభివృద్ధికి కావాల్సిన మౌలిక సదుపాయాల కోసమే భారీగా కేటాయింపులు చేశామని అన్నారు.

## కిక్కిరిసిన త్రిపురాంతకం శివనామస్మరణతో మార్మోగిన త్రిపురాంతకేశ్వర ఆలయం

**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఫిబ్రవరి 15)**

శైవ, శాక్తేయ క్షేత్రాల్లో అత్యంత ప్రధాన మహిమాన్విత క్షేత్రం త్రిపురాంతకంలోని త్రిపురాంతకేశ్వరా స్వామి క్షేత్రం.శ్రీశైల మల్లన్న ఆలయానికి తూర్పు ద్వారంగా విరాజిల్లుతోన్న ఈ ఆలయం పదకొండో శతాబ్దానికి చెందినదిగా ప్రతీతి. శ్రీచక్రకారంలో శివాలయం ఉండటం ఈ క్షేత్ర ఆలయం ప్రత్యేకత. త్రిపురాసురుడు అనే రాక్షసుడిని సంహరించిన ప్రదేశం కావడంతో ఈ ప్రాంతానికి త్రిపుర



హంతకంగా పిలిచేవారు. కాలక్రమేణా త్రిపురాంతకంగా మారిందని భక్తులు చెబుతుంటారు.స్వామిని దర్శించుకుంటే పాపాలన్నీ తొలగిపోతాయని వారి నమ్మకం. అంతటి చరిత్ర కలిగిన దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా జరుగుతున్నాయి. జిల్లా నలుమూలల నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయం కిక్కిరిసింది. వేకువజాము నుంచే స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. దీంతో క్యూ లైన్లు కిటకిటలాడుతున్నాయి. తూర్పు రాజగోపురం మెట్ల మార్గం ద్వారా అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం అంతట ఆదివారం శివనామస్మరణతో మార్మోగిపోయింది.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులు ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు.నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు త్రిపురాంతకేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన దేవస్థానం ముఖ ద్వారం నుండి కొండపైకి వెళ్లే తార రోడ్డును ప్రారంభించారు. అలాగే ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, వైసీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ ఇంచార్జ్ అన్నా రాంబాబు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలకు

ఫొటో నెం. 91, 92
శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన





టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ దంపతులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పొదిలి శ్రీ పార్వతీ సమేత శ్రీ నిర్మామహేశ్వర స్వామి వారి ఆలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, గునుపూడి మాధవి దంపతులు, కుమారుడు గనుపూడి చేతన్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య భాస్కర్ దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి

## శివనామస్మరణతో హోరెత్తిన శివాలయాలు


**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 15)**

మహాశివరాత్రి సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని అన్ని ఆలయాలు శివనామస్మరణతో హోరెత్తాయి. శంభోశంకర అంటూ భక్తులు పెద్ద ఎత్తున శివాలయాలకు తరలివచ్చారు. ఓం నమశ్శివాయ అంటూ భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయాలకు వెళ్ళి మొక్కులు తీర్చుకున్నారు. మూడు జిల్లాల్లో ప్రసిద్ధిగాంచిన భైరవకోనలోని త్రిముఖ దుర్గాదేవి ఆలయంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, దామచర్ల జనార్ధన్‌రావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందనమారెళ్ళ బాలకోటేశ్వరి స్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని మొక్కుకున్నట్లు వారు తెలిపారు.











## ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎంపీ మాగుంట







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)

ఒంగోలు కొండమీద ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామివారి దేవాలయం, సంతపేట సాయిబాబా గుడిలోని శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, చైర్మన్‌లు తూము సుబ్బారావు, సురేష్, ఈవో రావెళ్ల శివశంకర్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తాత ప్రసాద్, ఆత్మకూరు బ్రహ్మయ్య, ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మడనూరు గ్రామంలో రక్తదాన శిబిరం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)

మహాశివరాత్రి సందర్భంగా మడనూరు గ్రామంలో ఆదివారం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కొత్తపట్నం




మండల పరిధిలోని మడనూరు గ్రామంలో ఎస్ఐ సుధాకర్ సహకారంతో, శ్రీ రామలింగేశ్వర స్వామి యూత్ ఫోర్స్ కమిటీ అధ్యక్షుడు శివరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి ఒంగోలు న్యూ విజన్ బ్లడ్ బ్యాంకు వారు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో మడనూరు గ్రామానికి చెందిన యువకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని రక్తదానం చేశారు. యువత సమాజ సేవ పట్ల చూపిన ఆసక్తి అభినందనీయం. "రక్తదానమే మహాభాగ్యం" అనే నినాదంతో ఈ శిబిరం విజయవంతంగా ముగిసింది. రక్తదానం చేసిన వారికి కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు.

## మానవత ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)

మార్కాపురం జిల్లా పొదిలిలోని నిర్మామహేశ్వర స్వామి దేవాలయం నందు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ప్రతి సంవత్సరం భక్తులకు ఈ విధంగా మజ్జిగ పంపిణీ చేసి దాహాన్ని తీర్చడం సహకరిస్తున్న దాతలకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షుడు కాకునూరి ఎలమందరెడ్డి, చైర్మన్ కాటూరి వెంకటనారాయణబాబు, కన్వీనర్ కల్లం వెంకటసుబ్బారెడ్డి, గౌరవ చైర్మన్ మువ్వల పార్థసారథి, సోమిశెట్టి చిరంజీవి, భూమా సుమంత్, బీవీ రెడ్డి, అప్పల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగిన చిన్నగంజాం

### మహాశివరాత్రి వేళ సోపిరాల ఆధ్యాత్మిక శోభ
### భక్తి వైభవం రామ రామకోటేశ్వర, బాలకోటేశ్వర సన్నిధుల్లో విశేష పూజలు
### ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 15)

పర్చూరు నియోజకవర్గంలోని చిన్నగంజాం మండలంలో మహాశివరాత్రి పర్వదినం వేడుకల్లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. సోపిరాల ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ రామ రామకోటేశ్వర స్వామి ఆలయం, కొత్తపాలెం గ్రామంలోని శ్రీ బాలకోటేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులతో ఆధ్యాత్మిక ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

**సోపిరాలలో మహాభిషేకాలు...**

మహాశివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకం, బిల్వార్చన, లింగార్చన వంటి విశేష కార్యక్రమాలు వేదఘోషాల మధ్య నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే భక్తులు క్యూలైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రార్థించారు.


**కొత్తపాలెంలో బాలకోటేశ్వరునికి ప్రత్యేక అర్చనలు**



కొత్తపాలెం గ్రామంలోని శ్రీ బాలకోటేశ్వర ఆలయంలో కూడా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు వేద పండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. వేదమంత్రాల మధ్య ఆశీర్వాదాలు అందించారు. అనంతరం ఆలయ అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి స్వామివారి సన్నిధిలో దీపారాధన చేసి ప్రత్యేక అర్చనలో పాల్గొన్నారు.

**భక్తుల రద్దీకి సమగ్ర ఏర్పాట్లు**

మహాశివరాత్రి సందర్భంగా రెండు ఆలయాల వద్ద భక్తుల రద్దీ



అధికంగా కనిపించింది. పోలీసు, రెవెన్యూ, ఆలయ సిబ్బంది సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా పర్చూరు ప్రాంతమంతా భక్తి భావంతో నిండిపోయింది. శివుని కటాక్షం ప్రజలందరికీ లభించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆకాంక్షించారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరికి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఆలయాల వద్ద వేద పండితులు ఎమ్మెల్యే ఏలూరికి ఎదురేగి స్వాగతం పలికారు.

# శ్రీ బాల కోటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



### భక్తులు ప్రశాంతంగా స్వామి వారిని దర్శించుకోవాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 15)

అమృతాలూరు మండలం, గోవాడ గ్రామంలో వెలసిన శ్రీ బాల కోటేశ్వర స్వామి వారిని ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ దర్శించుకున్నారు. రేపల్లె నియోజకవర్గం, అమృతాలూరు మండలం, గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయం చేరుకున్న జిల్లా కలెక్టర్ మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ జిల్లా యంత్రాంగం చేసిన కంట్రోరూమ్, ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లును ఆలయ పరిసరాల ప్రాంతాలను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా భక్తులు దర్శనం చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు, కమిటీ సభ్యులకు సూచించారు. అనంతరం ఆలయ ఈఓ, చైర్మన్ జిల్లా కలెక్టర్‌కు శ్రీ బాల కోటేశ్వర స్వామి వారిని ప్రత్యేక దర్శనం చేయించి ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు కలెక్టర్‌కు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ బాల కోటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా ప్రజలు సుబిక్షంగా, సంతోషంగా ఉండాలని, జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ యన్ రామలక్ష్మి, ఆలయ ఈఓ శ్రీనివాసవర్మ, ఆలయ పాలక మండలి అధ్యక్షులు రమేష్, గ్రామ పంచాయతీ సర్పంచ్ రమేష్, చెరుకుపల్లి, అమృతాలూరు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఆలయ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.










# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు దంపతులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పొదిలి పట్టణంలో శ్రీ పార్వతి దేవి సమేత నిర్మమహేశ్వర స్వామి వారి శివాలయంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, దుర్గాకుమారి దంపతులు అభిషేకాది పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం శివాలయం ఆవరణలో మర్రిపూడి మండల వైసీపీ నాయకుడు వుస్తెలమూరి శ్రీధర్‌రెడ్డి ఏర్పాటు చేసిన మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ప్రారంభించి ప్రజలకు మంచినీటిని అందజేశారు. తదుపరి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కౌంటర్ వద్ద ఆలయానికి వచ్చిన భక్తులకు మజ్జిగను అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, నాయకులు గొలమారి చెన్నారెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు, మెట్టు వెంకటరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, యక్కలి శేషగిరిరావు, తాతా సత్యం, కొత్తూరు శ్రీనివాసులు, మోరా శంకర్‌రెడ్డి, వుస్తెలమూరి శ్రీధర్‌రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

**రైతును 'రాజు' గా చేయడమే ప్రభుత్వ లక్ష్యం**
**అన్ని వర్గాల సమతుల్యం పాటిస్తూ ప్రవేశపెట్టిన**
**ఏపీ 2026-27 ఆర్థిక బడ్జెట్**

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 15)

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతను అందించేలా కూటమి ప్రభుత్వం 2026-27 ఆర్థిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 3,32,205 లక్షల కోట్లతో పెట్టిన ఏపీ బడ్జెట్ వ్యవసాయం, విద్య, సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలు, ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేసిందన్నారు. వెనుకబడిన సామాజిక వర్గాలను ఆదుకునేందుకు బీసీ సంక్షేమానికి 51,021 కోట్లు, ఎస్సీ సంక్షేమం 20,644 కోట్లు, ఎస్టి సంక్షేమానికి 9,190 కోట్లు, మైనార్టీ వర్గాల ఆదుకునేందుకు 6,090 కోట్లు నిధులను బడ్జెట్లో కేటాయించడం జరిగిందన్నారు. రైతు ఆదాయం పెంపు, యువత ఉపాధి, సంక్షేమం అభివృద్ధి సమతుల్యం బడ్జెట్లో పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా గ్రామీణ అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెంచే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో 9.60 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్ట వేసిందన్నారు. గత వైసిపి పాలనలో జరిగిన లోపాలను సరిదిద్దుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలన అందిస్తూ దేశంలోనే ఏపీ జిడిపి 10.25 సాధించి చరిత్ర సృష్టించిందన్నారు. రాష్ట్రంలో రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని వ్యవసాయ, అనుబంధ శాఖలకు రాష్ట్ర బడ్జెట్లో 13,598 కోట్లు కేటాయించడం రైతులకు శుభపరిణామన్నారు. విద్యావ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు 32,308 కోట్లు,పంచాయతి రాజ్ కు 22,942 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అధిక నిధులు కేటాయించడం రైతుల పాలిటి వరమని, పల్నాడు ప్రాంత రైతులకు, ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన




వరికపూడిశాల ప్రాజెక్టు నిర్మాణానికి ఎక్కువ నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వ పథకాలను గాలికి వదిలేసి రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేశారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంగా ఉన్న పథకాలకు నాడు వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడం వలన 83 పథకాలు మూలన పడ్డాయని, దానిలో వినకొండ పట్టణ శాశ్వత త్రాగునీటి పథకం కూడా ఉందన్నారు. అలాంటి పథకాలన్నింటినీ అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించి పథకాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రాష్ట్రంలో సంక్షేమం- అభివృద్ధి సమతుల్యంగా నడిపిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళు తుందన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు ఉన్నారు.

## నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పిజిఆర్ఎస్ కు హాజరు కావాలి**
**జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్**



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 15)

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా డాక్టర్ వి వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, జిల్లా కలెక్టరేట్‌తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్‌లో మండల తహశీల్దార్ల కార్యాలయాలలోను తహశీల్దార్లు, ఎంపీడిఓలు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని, వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని, పిజిఆర్ ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## బీసీ మహాగర్జన పోస్టర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 15)


భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో జరిగే బీసీ మహా గర్జన పోస్టర్ ఆవిష్కరణ ఆదివారం కరేడు గ్రామంలో 139 బీసీ కులాల జేఏసీ చైర్మన్ మిరియం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బీసీవై పార్టీ రాష్ట్ర నాయకురాలు అద్దంకి సామ్రాజ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ్రాజ్యం మాట్లాడుతూ 79 సంవత్సరాలుగా దగా పడిన బీసీలను చైతన్య పరుస్తూ రామచంద్ర యాదవ్ ఈ నెల 22వ తేదీన గుంటూరు దగ్గర నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా బీసీ గర్జన పేరుతో మహా బహిరంగ సభ జరుగుతుందని, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర బీసీవై పార్టీ నాయకుడు నర్రావుల శ్రీనివాసరావు మాట్లాడుతూ కుళ్లిపోయిన నేటి రాజకీయ వ్యవస్థలో సమూల మార్పు తీసుకురావాలని భావిస్తున్న రామచంద్ర యాదవ్ కి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి రెండు కులాలు మాత్రమే పాలన సాగిస్తూ బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని బీసీలకు వెంటనే బీసీ రక్షణ చట్టం అమలు పరచాలని, 50 సంవత్సరాలకే బీసీలకు వృద్ధాప్య పెన్షన్ ఇస్తామని ఎన్నికల సందర్భంగా చెప్పిన తెలుగుదేశం పార్టీ వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సవరం వెంకటేశ్వర్లు, నాళం సుబ్బారావు, కుంకాల రామసుబ్బారెడ్డి, చేతల వెంకటేశ్వర్లు, సారం బుజ్జయ్య, వాక రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

**శివ నామ స్మరణతో జ్యోతి లింగార్చన, లింగోద్భవపూజలు, అభిషేకాలు**
**విశేషపూజలు నిర్వహించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు**
**పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు**

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఫిబ్రవరి 15)

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతుల అధ్వర్యంలో ఆదివారం ఉదయం మహా శివరాత్రి సందర్భంగా శ్రీ పార్వతి సమేత శ్రీ నగరేశ్వరస్వామి వారికి మహాన్యాసక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా లింగార్చన, రుద్ర హోమం నిర్వహించి అనంతరం మహా పూర్ణాహుతి నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా హరిహర క్షేత్రం శివ నామ స్మరణతో సాక్ష్యాత్తు కైలాసాన్ని తలపించింది ఆదివారం సాయంత్రం మహా శివరాత్రి పర్వదిన సందర్భముగా శ్రీ హరిహర క్షేత్రం నందు వేంచెసి వున్న శ్రీ పార్వతీ సమేత శ్రీ నగరేశ్వర స్వామి వారికి, శిద్దా రాఘవ రావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు ఆలయంలో వేంచేసి వున్న స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవదేవుని వారి ఆశీస్సులు అందుకున్నారు. రాత్రి శ్రీ హరిహర క్షేత్రంలో ఆలయ అర్చకులు హరికృష్ణ శర్మ ఆధ్వర్యంలో జరిగిన గణపతి పూజ, మండపారాధన, మహన్యశక పఠనం, శతరుద్రీయ (121) రుద్రములతో సుగంధ ద్రవ్య, పంచామృత, ఫల, రస, అభిషేకములు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రాత్రి స్వామి వారికి జ్యోతిర్లింగార్చన, లింగోద్భవం నిర్వహించారు. తదుపరి, మంగళహారతి, మంత్ర పుష్పం అత్యంత భక్తి శ్రద్ధలతో వేద పండితులు నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల ఆలయాలు విశేష పూలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణం రంగు, రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రీ శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం అందజేసారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరికృష్ణ శర్మ, హరి వెంకట కుమారాచార్యలు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శిద్దా కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందచేశారు.









## పెండింగ్‌లో ఉన్న దివ్యాంగులకు ప్రత్యేక బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ

**రాష్ట్ర సాంఘీ, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి**
**సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి స్వామికి కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు**

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 15)

ప్రకాశం జిల్లాలో 2021-22, 2022-23 సంవత్సరాలలో పెండింగ్ లో ఉన్న దివ్యాంగుల ప్రత్యేక బ్యాక్ లాగ్ క్లాస్ 4 ఉద్యోగాలు కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ, దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కలెక్టర్ పి రాజాబాబు చొరవతో పెండింగ్‌లో ఉన్న దివ్యాంగుల ప్రత్యేక బ్యాక్ లాగ్ ఎశ్రీఖంం-అజ ఉద్యోగాలు భర్తీ అయ్యాయి. ఉద్యోగాలు పొందిన నలుగురికి ఆదివారం నాడు తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి స్వామికి దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు త్వరలోనే భర్తీ చేస్తాం. దివ్యాంగులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా 1750 త్రీవీలర్ మోటార్ బైక్ లు మార్చి నెలలో పంపిణీ చేయనున్నాం.దివ్యాంగులకు వీల్ చైర్లు, సహాయ పరికరాలు, విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, సెల్ ఫోన్లు పంపిణీ చేస్తున్నాం. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఇంద్రధనస్సు కార్యక్రమం తీసుకొచ్చారు. బడ్జెట్ లో దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చాం. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నాం. దివ్యాంగుల సౌకర్యార్థం రాష్ట్రంలోని అన్ని బస్టాండ్‌లలో వీల్ చైర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతాం. ప్రకాశం జిల్లాలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఒక హాస్టల్ నిర్మిస్తాం. దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనిమంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## టీడీపీ కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివి

**కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడింది కార్యకర్తలే**
**టీడీపీ కార్యకర్తల కష్టాల్లో యువనేత నారా లోకేష్ అండగా నిలుస్తున్నారు**
**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 15)

టీడీపీ కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన కొండపి నియోజకవర్గం అనకర్లపూడి గ్రామానికి చెందిన ముప్పరాజు వెంకటరావు కుటుంబ సభ్యులకు టీడీపీ కార్యకర్తల సంక్షేమ భీమా రూ.5 లక్షల చెక్కును ఆదివారం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి స్వామి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివి. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడింది కార్యకర్తలే.టీడీపీ కార్యకర్తల కష్టాల్లో యువనేత నారా లోకేష్ అండగా నిలుస్తున్నారన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా కార్యకర్తల సంక్షేమ నిధి తీసుకొచ్చారన్నారు. కార్యకర్తలకు ఎప్పుడు ఎక్కడ ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారని మంత్రి స్వామి అన్నారు.

## ఎస్సీ, ఎస్టీల పారిశ్రామిక ప్రోత్సాహకం త్వరగా చెల్లించేందుకు ప్రభుత్వం సన్నాహాలు



**సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)

ఎస్సీ, ఎస్టీలకు రావలసిన రాయితీలను త్వరలో చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సభ్యుడు వి భక్తవత్సలం మంత్రిని కలిసి ఎస్సీ ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయవలసిన పారిశ్రామిక ప్రోత్సాహాల గురించి విన్నవించడం జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా రాయితీలకు నోచుకోక ఈ వర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారికి వివరించడం జరిగింది. ఈ మేరకు రెండు లెటర్లను మంత్రికి అందించడం జరిగింది. మంత్రి స్పందిస్తూ ఈ అంశం ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని, త్వరలో పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో నిధులకు సంబంధించిన జీవో విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. తన శాఖ వైపు నుంచి ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ అంశంపై పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్ కు తక్షణం లేఖ రాయనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే ఏపీఐఐసీ అభివృద్ధి పరిచిన పారిశ్రామిక వాడలలో ప్లాట్లు పొందిన ఎస్సీ ఎస్టీ వర్గాలు నగదు చెల్లింపులకు, జీవో నెంబర్ 7 మేరకు మూడు నెలలు మాత్రమే గడువు ఇచ్చారని, ఈ గడువును పొడిగించాలని కోరారు. అంతేగాక ఎస్సీ కార్పొరేషన్‌లో రుణాలు పొందిన లబ్ధిదారులకు వడ్డీ మాఫీ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ విధంగానే ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కూడా ఏపీఐఐసీ విధించిన వడ్డీని, పెనాల్టీలను మాఫీ చేయవలసిందిగా విన్నవించారు. ఈ అంశాలను తాను ప్రిన్సిపల్ సెక్రెటరీ తో చర్చిస్తానని, తక్షణం లెటర్ రాస్తున్నట్లు చెప్పారు. మంత్రి స్పందనకు వి భక్తవత్సలం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేదారేశ్వరస్వామి అభిషేక సేవలో మాజీ ఎమ్మెల్యే అన్నా దంపతులు





**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఫిబ్రవరి 15)**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా తర్లుపాడు మండలం కేతగుడిపి గ్రామ శివాలయంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి అన్నా వెంకట రాంబాబు, దుర్గా కుమారి దంపతులు శ్రీ గంగా పార్వతి సమేత కేదారేశ్వర స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ఆలయఅర్చకులు రాఘవాచార్యులు, రామాచార్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వెంట కేతగుడిపి గ్రామ సర్పంచ్ దూదేకుల పెద్దమస్తాన్, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట పాల్గొన్నారు.

## నిర్మామహేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)**

పొదిలి పట్టణంలోని శ్రీ నిర్మామహేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఒగ్గ వెంకటరామయ్య వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు ఆలయ అర్చకులు అందజేశారు.

## సయ్యద్ దస్తగిరిని పరామర్శించిన బుర్రా



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 15)**

ఉలవపాడులో అనారోగ్యం కారణంగా ఇంటివద్ద ఉంటున్న ఉలవపాడు వైఎస్సార్సీపీ నాయకుడు సయ్యద్ దస్తగిరిని మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కూటమి ప్రభుత్వం కుచ్చుటోపీ

### బడ్జెట్‌లో రెండేళ్లుగా రూపాయి సబ్సిడీ రుణమివ్వక
### ఎస్సీ, ఎస్టీ, బిసిలకు పంగనామాలు
### ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇవ్వని దళిత దగా కోరు ప్రభుత్వం
### దళిత నేత నీలం నాగేంద్రరావు ధ్వజం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)**

ముచ్చటగా మూడోసారి 3.3 2 లక్షలకోట్ల అంచనాతో బడాయి బడ్జెట్ ప్రవేశపెట్టినదని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. ప్రతి ఏటా బడ్జెట్ కేటాయింపులు పెంచుకుంటూ పోతున్నారే తప్ప ఆ బడ్జెట్లో భాగస్వాములైన ఎస్సీ ఎస్టీ బీసీలకు మాత్రం కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించుగా పంగనామాలు పెడుతుందన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన దళితుల 27 సంక్షేమ పథకాలని అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గత రెండేళ్లలో ఎస్సీ ఎస్టి బిసి కార్పొరేషన్ కు 2023-24 ఆర్థిక సంవత్సరం ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాల నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. మరలా 24-25 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ కు 341 కోట్ల రూపాయలు కేటాయించి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదన్నారు. బిసి కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేసి గత సంవత్సరం మహాత్మ పూలే జయంతి రోజు రుణమేల నిర్వహించి మంత్రులు ఎమ్మెల్యేలతో బాధితులకు యూనిట్లు ఇస్తున్నట్లు ఫోటోలు దిగారే కానీ రాష్ట్రంలో ఒక్క యూనిట్ కూడా గ్రౌండ్నట్ చేయలేదన్నారు.25-26 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ కు రుణాల లబ్ధిదారుల వయసును 50 ఏళ్లుగా నిర్ణయించి బిసి మరియు కాపు ఈడబ్ల్యూఎస్ కులాల లబ్ధిదారులకు మాత్రం 60 సంవత్సరాలుగా నిర్ణయించి ఆ రుణాలు కూడా ఆన్లైన్ ఆపేసారన్నారు. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ 11,118 లక్షల 840 బడ్జెట్ కేటాయిస్తున్నట్టు ప్రకటించి దళితుల్ని మూడవసారి దగా చేయడమేనన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రెండేళ్ల నుండి కులాంతర వివాహ నిధులు కూడా విడుదల చేయకుండా సంక్షేమానికి తోట్లు పొడిచాడు అన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీలకు 50 ఏళ్లకే వృద్ధాప్య పెన్షన్ ఇస్తామని ఓట్లు వేయించుకున్న కోటలు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయకుండా కొన్ని బీసీ కులాలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తూ భూములు లేని ఎస్సీ ఎస్టీలకు మాత్రం భూములు ఇవ్వకుండా చాప చుట్టిందన్నారు. అలాగే చంద్రన్న బీమా పేరుతో సహజ మరణానికి 5 లక్షలు ప్రమాద మరణానికి 10 లక్షల ప్రకటించిన కూటం ప్రభుత్వం గత రెండేళ్లలో 300 కోట్లు



కేటాయించేరే గాని ఒక్కరికి చంద్రన్న బీమా అమలు చేయలేదన్నారు. పార్టీ తహితంగా పేద ప్రజలందరికీ ప్రమాద బీమా అమలు చేయవలసిన ప్రభుత్వం ప్రమాద బీమా పోర్టల్ ను అడ్రస్ లేకుండా చేసిందన్నారు.19-59 ఏళ్లు ఉన్న మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేలు ఇస్తామని గత రెండేళ్లలో ఎగనామం పెట్టాడన్నారు. పట్టణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని ఎన్నికల హామీ ఎటు పోయిందో తెలియదన్నారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి అభివృద్ధికి కేటాయించాల్సిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయింపులు ఖర్చులు పంచ పాండవులు- మంచం కోళ్ళ కథలా మారిపోయింది అన్నారు. అమరావతి నిర్మాణానికి పోలవరం ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకులు కేంద్ర ప్రభుత్వం వద్ద పోటీలు పడి లక్షల కోట్లు తెస్తున్న చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్ ఎస్ ఎఫ్ డి సి ఎన్ ఎస్ కే ఎఫ్ డి సి, ఎన్బిసి ఎఫ్డిసి లాంటి పథకాలకు నిధులు లేకుండా మనువాదంతో ఆర్థిక అణిచివేత కొనసాగిస్తుందన్నారు. జాబ్ క్యాలెండర్ మరియు బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం నయవంచిన చేస్తుందన్నారు. విదేశీ కంపెనీలకు 99 రూపాయలకే ఎకరం భూమి లీజుకిస్తున్న కూటమి ప్రభుత్వం 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దళితులకు స్మశాన భూములు కూడా కేటాయించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్ ను కూడా హత్య అత్యాచార బాధితులకు కూడా కూటమి ప్రభుత్వం తమ వంతు వాటా విడుదల చేయడం లేదన్నారు. సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి రాష్ట్ర బడ్జెట్లో దళితుల వాటా కేటాయింపు ఖర్చులపై దళిత సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఈ సంవత్సరం అయినా ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లకు సబ్సిడీ రుణాలు అయినా విడుదల చేయించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు.

## తర్లుపాడులో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఫిబ్రవరి 15)**





మండలంలోని అన్ని గ్రామాలలో వెలిసియున్న శివాలయాలలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో వెలసియున్న శ్రీ గంగాభవాని పార్వతి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో, స్థానిక వీరభద్రస్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ నేరెళ్ల కార్తీక్ కుమారుల ఆధ్వర్యంలో మండలంలోని కేతగుడిపిగ్రామంలోవెలసిఉన్న శ్రీ కేదారేశ్వరస్వామి ఆలయాలలో ఆ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. శంకరా నీవు ఏదైనా చేయగలవు, ఏ కాంబోరేశ్వరి నీ ఆటకు నువ్వే సాటి... బోలా సదాశివ అని భక్తులు ఆలపించారు. చందన అలంకరణలో



భక్తులకు దర్శనం ఇచ్చేలా దేవులపల్లి రామ పవన్ కుమార్ శర్మ వారికి వందల నష్టాల సమయంలో ప్రాతఃకాలము నిర్వహించి ముందుగా గణపతి పూజ, వాచనం, మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించి, ఎంతో సర్వాంగ సుందరంగా అలంకరించి అష్టోత్తర సహస్ర నామార్చన మహా నైవేద్యం, మహా మంగళారతులు మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక వీరభద్రాలయంలో నేరేళ్ల సాంబశివరావు ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు ఓరుగంటి శ్రీరామ్ శర్మ ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కేతగుడిపి కేదారేశ్వరస్వామి ఆలయంలో అర్చకులైన రాఘవాచార్యులు, రామాచార్యులు ప్రత్యేక పూజలు ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె కిషోర్ కుమార్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయాల ధర్మకర్తలు కేరళ కుమార్, నేరెళ్ల కార్తీక్, నేరెళ్ల సాంబశివరావు మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.

## నూతన ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసిన పొదిలి ఏఎంసి ఛైర్మన్ ఇమాంసా





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)**

పొదిలి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ రాజేష్‌ను ఆదివారం పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సత్కరించి స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ తో ఇమాంసా మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ కాలేషా, సుబ్బయ్య, భాష, మస్తాన్, ఖాసీం పీరా, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ స్కందపురి సోమేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి దంపతులు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 15)**

కందుకూరు పట్టణంలోని శ్రీ శ్రీ స్కందపురి సోమేశ్వర శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ అధికారులు ఎమ్మెల్యే దంపతులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు, పార్టీ నాయకులు, వేద పండితులు మంత్రోచ్చారణలతో, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ అధికారులతో మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా స్వామివారి దర్శనం కల్పించాలని సూచించారు. దేవస్థానంలో ఏర్పాటు చేసిన ప్రసాదాలను ఎమ్మెల్యే దంపతులు స్వయంగా భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, వడ్డెళ్ళ రవిచంద్ర, పరిటాల రామకృష్ణ, బెజవాడ ప్రసాద్, పట్టణ తెలుగు దేశం పార్టీ ఆర్యవైశ్య నాయకులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు










(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15) మహాశివరాత్రి సందర్భంగా శైవక్షేత్రాలు శివ నామస్మరణతో మార్మోగుతున్నాయి. త్రిపురాంతకం,భైరవకోన తదితర ప్రముఖ శైవ క్షేత్రాల్లో శివరాత్రి పర్వదినాన్ని వైభవోపేతంగా జరుపుకుంటున్నారు. ఒంగోలులోని కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థాన, కొత్తపట్నం బస్టాండ్ వద్ద ఉన్న శివాలయం, కొండమీద ఉన్న శివాలయం ప్రాంగణం వేకువజాము నుండే భక్త జనసంద్రంగా మారింది..హరహర మహదేవ శంభోశంకర అంటూ భక్తులు కాశీ విశ్వేశ్వర స్వామి వారి ముందు బారులు తీరి పరమశివుని దర్శించుకున్నారు. కొండమీద శివాలయం వద్ద చైర్మన్లు తూము సుబ్బారావు, సురేష్, ఈవో రావెళ్ల శివశంకర్, ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

## బాధితులకు ధైర్యం చెప్పిన బుర్రా




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 15) మండలంలోని అలాగాయపాలెంకు చెందిన ముగ్గురికి ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగిన వారికి ఆర్థిక సహాయం చేసి ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ . ఆయన వెంట ఉలవపాడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు సుధాకరం, హలో హిందీ పుస్తకాలను ఆవిష్కరించిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 15) డి సుధాకర్‌రావు రచించిన తెలుగు సుధాకరం, ఎస్ కే షమీమ్ రచించిన హలో హిందీ పుస్తకాలను ఆదివారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాతృ భాష ద్వారా హిందీ భాషని నేర్చుకునే విధంగా పుస్తకాలు రచించిన వారిద్దరిని మంత్రి స్వామి అభినందించారు.

## రామల సింగారెడ్డిని పరామర్శించిన బుర్రా



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 15) ఉలవపాడులో ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి ఇంటి వద్ద వున్నా ఉలవపాడు వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు రామల సింగారెడ్డిని మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట ఉలవపాడు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ షేక్షావలి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పార్వతిదేవి సమేత శ్రీ నిమ్మ మహేశ్వర స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ షేక్షావలి దగ్గరుండి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయ చైర్మన్ వెంకట రామయ్యతో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్య పనులకు తమ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీలు కళ్యాణ్, పఠాన్ ఖాదర్ భాష, ఇతర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## అమరలింగేశ్వరుడికి ఎమ్మెల్యే ఇంటూరి పూజలు




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 15) మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని మన్నేటికోట శ్రీ అమర లింగేశ్వర స్వామిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు దర్శించుకున్నారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు, అధికారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి, పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెంట సర్పంచ్ బసవయ్య నాయుడు, పలువురు టీడీపీ నేతలు ఉన్నారు.

## ఎంపి మాగుంటను కలిసిన తెలుగుయువత మండల అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15) మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక నిర్మామహేశ్వర స్వామి దేవాలయాన్ని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 15) మండలంలోని పడమటి కట్టకింద పల్లి గ్రామ శివార్లలో కోడిపందాలు ఆడుతున్న వారి పై పామూరు పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో 6 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4 పందెపు పుంజులు, రూ.1450 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ కె అనూక్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## 18న మెగా జాబ్‌మేళా

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఫిబ్రవరి 15) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో కూనపు రెడ్డి ప్రమీల రాణి డిగ్రీ కళాశాల వేదికగా పర్చూరు నందు 18వ తేదీన బుధవారం 18 బహుళజాతి కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి యం మాధవి తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఫ్లెక్స్ టెక్ సొల్యూషన్ ఇన్నోవా సోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ మాస్టర్ మైండ్స్ కెప్టెన్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ బెటర్ క్యాష్ సొల్యూషన్ ఎన్ఎక్స్ఎల్ టెక్స్టైల్స్ గోదావరి ఆంధ్ర కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ హీరో మోటర్ కాప్ హైడ్రోడ్రాక్స్ పలు కంపెనీలు హాజరవుతున్నాయి. 1000కి పైగా ఖాళీలు ఉన్నాయని తెలియచేశారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఉంటుందని తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా, బిటెక్, ఎంబిఏ, పిజి విభాగముల వరకు చదువుకున్న, 18-30 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. సంప్రదించవలసిన నంబర్లు 6302764962, 7981443777, 8555901198, 9100566581. అభ్యర్థులు వెబ్ పోర్టల్ నందు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.

## ఎంపి మాగుంటను సత్కరించిన పోలేరమ్మ తల్లి దేవస్థాన చైర్మన్ ముని శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15) మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక నిర్మామహేశ్వర స్వామి దేవాలయాన్ని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలేరమ్మ తల్లి దేవస్థాన చైర్మన్ ముని శ్రీనివాసులు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కి చిత్రపటాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### శివనామస్మరణతో మార్మోగిన సంగమేశ్వరం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 15) మండలంలోని చెన్నుపాడు గ్రామ సమీపంలో ఉన్న ఈ సంగమేశ్వర దేవస్థానంలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ఓం నమశ్శివాయ, ఓం నమశ్శివాయ అంటూ శివ నామస్మరణతో దేవాలయం లో భక్తులతో మార్మోగింది. తెల్లవారుజాము నుంచి భక్తులు సంగమేశ్వర దేవాలయం కు చేరుకొని స్వామివారికి అభిషేకాలు పూజలు చేశారు. భక్తులకు సౌకర్యార్థం దేవాలయం సమీపంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఎమ్మెల్యే కందులను మర్యాదపూర్వకంగా కలిసిన పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15) పొదిలి మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సూరెడ్డి రాజేష్ ఆదివారం రాత్రి పొదిలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు గొట్టిపాటి సూర్యనారాయణ నివాసంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూల మొక్కను అందించి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భక్తులకు పులిహోర, కేసరి, మజ్జిగ, వాటర్ బాటిల్స్ వితరణ



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 15)
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కడప జిల్లా సిద్ధవటం ప్రాంతంలో వెలసిన నిత్య పూజ స్వామి దేవాలయం స్వామివారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు రాష్ట్రస్థాయిలో నుంచి రావడం జరుగుతుంది. స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేస్తున్న వేలాదిమంది భక్తులకు అట్లూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన శ్రీకాంత్, రాజేంద్ర, శ్రీను, టీచర్ రాజా, ఓకే సోమ్లా నాయక్ మనవడు శ్రీకాంత్ నాయక్ తోపాటు పలువురు నిత్యపూజ కోన స్వామివారి దర్శనానికి వెళ్లే భక్తులు దారి వెంబడి బస్సులో వాహనాలలో ట్రాక్టర్లలో వెళ్లే భక్తులు అందరికీ పులిహోర, కేసరి, మజ్జిగ, వాటర్ బాటిల్స్‌ను ప్రసాదాలను వేలాది మంది భక్తులకు కొండూరు గ్రామానికి చెందిన వారు అందజేశారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వెళ్లే ప్రతి ఒక్కరిని దృష్టిలో పెట్టుకొని కొండూరు గ్రామస్తులు వితరణ చేయడం వలన వారికి వారి కుటుంబ సభ్యులందరికీ నిత్య పూజ స్వామి వారి కరుణ కటాక్షాలు అనుగ్రహం ఉండాలని వారు ఆకాంక్షించారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 15)
ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డితో కలిసి శ్రీశ్రీశ్రీ మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, ఆలయ అధికారులు, పాల్గొన్నారు. పూజల అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)
ఒంగోలులో మంగమూరు రోడ్డులో మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 83 మందికి రూ.52,60,196 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ అందజేశారు. ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ లో ఎంతో ఖర్చవుతుంది అని పేదవారిని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఈ సహాయాన్ని అందిస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, టిడిపి మద్దిపాడు మండల సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, మల్లవరం చైర్మన్ రాఘవ,గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# తరలివచ్చిన అతిథులు అట్టహాసంగా బీచ్ ఫెస్టివల్
























(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 15)
ప్రకాశం జిల్లా పులకించిపోయింది. పాకల గడ్డపై రెండు రోజుల పాటు జరిగిన బీచ్ ఫెస్టివల్ అట్టహాసంగా సాగింది. రెండో రోజైన ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలాంజనేయ స్వామి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బి సి జనార్ధన రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మాల కార్పొరేషన్ చైర్మన్ పి విజయ్ కుమార్, కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలకు ఆహ్లాదాన్ని అందించడం పైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని వక్తలు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని గ్లోబల్ టూరిజం డెస్టినీగా మార్చడానికి ముఖ్యమంత్రి శ్రీ.నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వారు చెప్పారు. ఇందులో భాగంగా పాకల బీచ్‌ను మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామన్నారు.

# ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న దామచర్ల సత్య దంపతులు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 15)
మండలంలోని చెన్నుపాడు గ్రామ సమీపంలో ఉన్న సంగమేశ్వర దేవ స్థానంలో ఆదివారం మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య నారా యణ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఆ శివుని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అన్నదాన సత్రములు సందర్శించారు. ఈ కార్యక్రమంలో కొండపిఎంసి చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివ రావు, మండల టిడిపి నాయకులు మండవ ప్రసాద్, పల్లపోతు ప్రసాద్, మన్యం రమణయ్య, దాసరి కృష్ణారావు, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, వెన్నుపూస రమణారెడ్డి, పసల రమణయ్య, అనుమోలు సుధాకర్, పల్లపోతు రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.







# మహా శివరాత్రి సందర్భంగా శివునికి అభిషేకం పాల్గొన్న దామచర్ల దంపతులు











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)
మహాశివరాత్రి సందర్భంగా ఒంగోలు నగరంలోని సంతపేటలోని సాయిబాబా గుడిలోని శివాలయంలో శివునికి మఠంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు సతీమణి నాగసత్యలత అభిషేకం నిర్వహించి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# యాదవ అన్నదాన సత్రంకు రూ.2లక్షలు విరాళం

## అందించిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కుమ్మరి వెంకటేశ్వర్లు





(షణ్ముఖ వెలుగు, కొనకనమెట్ల, ఫిబ్రవరి 15)
మండలంలోని గార్లదిన్నె పంచాయతీలోని శ్రీ వెలుగొండ వెంకటేశ్వరస్వామి దేవస్థానం దగ్గరలో ఉన్న వెలుగొండ శ్రీ కృష్ణ యాదవ అన్నదాన సత్రం అభివృద్ధి కోసం గుంటూరు సిఐగా పని చేస్తున్న కుమ్మరి శ్రీనివాస్ రూ.2 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా యాదవ సోదరులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ దంపతులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పొదిలి శ్రీ పార్వతీ సమేత శ్రీ నిర్మామహేశ్వర స్వామి వారి ఆలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, గునుపూడి మాధవి దంపతులు, కుమారుడు గనుపూడి చేతన్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య భాస్కర్ దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలు అందించారు.



